వరల్డ్‌కప్ ఆసీస్‌దే




# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 20.11.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+4+16/12 Pages: 12 +4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 145 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి


సోమవారం, సూర్యోదయం: 6-23, సూర్యాస్తమయం: 5-39. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తీక మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి తెల్లవారుజామున 3-16 వరకు. నక్షత్రం: ధనిష్ఠ రాత్రి 9-26 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-13 నుంచి తెల్లవారుజామున 5-44 వరకు. రాహుకాలం: ఉదయం 7-48 నుంచి ఉదయం 9-12 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-23 నుంచి పగలు 1-08 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-38 నుంచి పగలు 3-23 వరకు. అమృతకాలం: ఉదయం 11-37 నుంచి పగలు 1-08 వరకు. అనురాధ కార్తె ఉదయం 8-37.




## ఇందిరమ్మ రాజ్యమంటే

# ఆకలి చావులే!

ఆ పాలన అంత సక్కగుంటే ఎన్టీయార్ పార్టీ ఎందుకు పెట్టాల్సివచ్చింది?

ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటున్న కాంగ్రెసోళ్లకు సిగ్గుండాలె: కేసీఆర్

కరువులు..ఆత్మహత్యలు.. రక్తపాతాలు..
మతకల్లోలాల చీకటిరోజులే



**కొల్లాపూర్ కోలాహలం**
కొల్లాపూర్‌లో జరిగిన బీఆర్ఎస్ సభకు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు.. సభావేదికపై నుంచి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

సీఎం కేసీఆర్ ప్రచారంలో దూకుడు పెంచారు. ప్రసంగాల్లో పదును పెంచారు. నిన్నటివరకు తెలంగాణ నాడు-నేడు-రేపును వివరించే ప్రయత్నం చేసిన కేసీఆర్.. ఇప్పుడు ప్రతిపక్షం తీరును ఎక్కడికక్కడ ఎండగడుతున్నారు. గత గాయాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్, బీజేపీని చీల్చిచెండాడుతున్నారు.

మొన్న చేర్యాల సభలోనూ.. నిన్న అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి సభల్లోనూ ఇదే కనిపించింది. శనివారం రైఫిల్‌రెడ్డి బాగోతాన్ని చేర్యాల సభలో ప్రజలకు వివరించినట్టే.. ఇందిరమ్మ రాజ్యపు చీకటిరోజుల్ని పాలమూరు సభలో గుర్తుచేశారు. కాంగ్రెస్ గతకాలపు పాపాలను, ఇప్పటి మాయమాటల్ని గులాబీ దళపతి వివరిస్తుంటే.. ప్రజలనుంచి విశేష స్పందన కనిపించింది. ప్రతి మాటకూ చప్పట్లు, ఈలలతో సభా ప్రాంగణాలు హోరెత్తాయి.

**ఇందిరమ్మ రాజ్యమా.. తోకమట్టనా!**

*50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో, ఇందిరమ్మ రాజ్యంలో ఏం జరిగింది? ఆకలిచావులే కదా? ఎన్‌కౌంటర్లే కదా? ఇందిరమ్మ రాజ్యం అంత సక్కగుంటే ఎన్టీ రామారావు పార్టీ ఎందుకు పెడుతుండె? అంత సుభిక్షంగా ఉంటే రూ.2 కిలో బియ్యం ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? అంటే ఇందిరమ్మ రాజ్యమంత దరిద్ర రాజ్యం ఇంకోటి లేకుండెనని అర్థమైతుంది కదా? ఇప్పుడు అసొంటి రాజ్యం మళ్లా తెస్తమంటున్న కాంగ్రెసోళ్లకు కొంచెమైనా సిగ్గుందా?*
- సీఎం కేసీఆర్

- ప్రాజెక్టులను పెండింగ్ అని పిలిచిందే కాంగ్రెస్
- ఇప్పుడు 24 గంటల కరెంటే వద్దంటున్నరు
- రైతుబంధు దుబారానట.. ధరణిని తీసేస్తరట
- అదే జరిగితే పదేండ్ల కష్టం బూడిదలో పన్నీరే!
- వాల్మీకి బోయల్ని బీసీల్లో కలిపింది కాంగ్రెస్సే
- దేశంలో నీటి తీరువాలేని ఏకైక రాష్ట్రం మనదే
- అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి ప్రజాఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

› 2

## ఒక్క బుగ్గకే ఫ్రీ కరెంటు

- ఒక లైట్, ఫ్యాన్, టీవీ ఉంటేనే ఉచిత విద్యుత్తు
- అంతకు మించితే నో
- కాంగ్రెస్ ఉచిత కరెంట్‌పై షబ్బీర్ అలీ స్పష్టీకరణ
- 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఝూటా మాటేనా?
- కర్ణాటకలోనూ ఇలాగే ఉచిత విద్యుత్తు అంటూ ఉన్న కరెంటు బంద్
- కాంగ్రెస్‌ను నమ్మితే తెలంగాణలోనూ అదే సీన్

› 5

## మేం మోసపోయాం.. మీరు జాగ్రత్త

- కాంగ్రెస్ గెలిస్తే సాగు కుదేలు
- కేసీఆర్‌ను వదులుకోవద్దు
- కర్ణాటక రైతుల పిలుపు
- నారాయణపేట జిల్లాలో ర్యాలీ

› 10


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు
గుడ్ల రిటైల్ ధర ₹ 69 డజన్
ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 87
డ్రెస్డ్ స్కిన్‌తో కిలో 158
రిటైల్ లైవ్ బర్డ్ కిలో 109
స్కిన్‌లెస్ కిలో 180
Conditions Apply


## కాంగ్రెస్ వస్తే కాళరాత్రులే!

- మళ్లీ మోటర్లు కాలుడు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలుడే
- నాడు అహోరాత్రులు పొలంవద్దే రైతు కుటుంబాలు
- ఇచ్చిందే మూడు గంటలు.. అదీ లో ఓల్టేజీ కరెంటే
- చీకట్లో పాము కాట్లకు బలైన రైతులు కోకొల్లలు
- నాటి పరిస్థితి తల్చుకొని వణికిపోతున్న రైతాంగం
- నేడు కీలక మలుపులో తెలంగాణ వ్యవసాయం
- సాగు పండుగ చేసుకోవాలో.. దండుగ చేసుకోవాలో.. నిర్ణయం రైతుల చేతుల్లోనే..

› 5

**రైతుబతుకు ఆగమే**

## పంట భూములు పరాధీనం!

- కాంగ్రెస్ వస్తే భూ సంస్కరణలకు సమాధి
- ధరణిని తీసేసి వీఆర్వోలకు పెత్తనం ఇస్తరట
- కౌలుదారుల కాలమ్‌తో మళ్లీ వివాదాలు
- ఉమ్మడి రాష్ట్రంలో రికార్డులన్నీ ఆగమాగం
- ప్రతి ఎకరాకో చిక్కుముడి.. రైతుకో సమస్య
- అన్నదాతలకు అండగా సీఎం కేసీఆర్
- భూ రికార్డుల ప్రక్షాళనతో సంస్కరణలు
- ధరణితో అన్నదాతల చేతికి అధికారం
- మళ్లీ పాత రోజులు తెస్తామంటున్న కాంగ్రెస్

› 5




ఖమ్మం కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వర్గీయులదిగా భావిస్తున్న వ్యక్తులు రూ.7.5 కోట్ల నగదు శనివారం అజీజ్‌నగర్‌లో పట్టుబడిన కేసులో సైబరాబాద్ పోలీసులు లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు. ఆరు కార్లలో లభ్యమైన రూ.7.5 కోట్ల నగదును పోలీసులు ఆదివారం మీడియా ముందు ప్రదర్శించారు.

# కాంగ్రెస్ కట్టల పాములు

## వివేక్ లెక్క 8 కోట్లు

- చెన్నూర్ కాంగ్రెస్ అభ్యర్థి కంపెనీ నుంచి విజిలెన్స్ సెక్యూరిటీ సంస్థకు నగదు బదిలీ
- భారీ నగదు లావాదేవీలపై ఈసీ నిఘా
- విశాఖ ఇండస్ట్రీస్‌కు చెందిన డబ్బు ఫ్రీజ్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి కంపెనీ నుంచి మ్యాన్‌పవర్ కంపెనీకి బదిలీ అయిన రూ.8 కోట్ల నగదును అధికారులు ఫ్రీజ్ చేశారు. ఎన్నికల నేపథ్యంలో నగదు రవాణాతోపాటు బ్యాంకు భారీ లావాదేవీలపై కూడా ఎన్నికల సంఘం దృష్టి సారించడంతో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రయత్నాలు బయటకొస్తున్నాయి. ఈ నెల 13వ తేదీ ఉదయం 10.57 నిమిషాల ప్రాంతంలో బేగంపేటలోని › 10వ పేజీలో

## 'పొంగులేటి' 7.5 కోట్లపై కదులుతున్న డొంక


- దర్యాప్తుతో కాంగ్రెస్ నేతకు బిగుస్తున్న ఉచ్చు
- శ్రీనిధి ఇంటర్నేషనల్ చైర్మన్ కేటీ మహి ఇంటినుంచి డబ్బులు తరలించినట్టు నిర్ధారణ
- ఆయన నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ సోదాలు
- 12 లక్షలు సీజ్.. కీలక పత్రాలు స్వాధీనం
- కార్లలో డబ్బులు తరలిస్తూ పట్టుబడిన 10 మందికి పోలీసుల నోటీసులు
- వారి సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సీజ్
- ఆధారాలతోపాటు కాల్‌డేటా పైనా ఆరా

› 10

## జీడీపీలో దేశంలోనే

# తెలంగాణ టాప్

- తెలంగాణ తలసరి జీడీపీ 3.08 లక్షలు
- పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణదే అగ్రస్థానం
- జీడీపీ, తలసరి జీడీపీలోనూ టాపే
- ప్రఖ్యాత ఫోర్బ్స్ పత్రిక ప్రత్యేక కథనం




న్యూఢిల్లీ, నవంబర్ 19: అభివృద్ధిలో, సంపద సృష్టిలో దేశానికే మార్గదర్శనం చేస్తున్న తెలంగాణ మరో ఘనత సాధించింది. దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో అత్యధిక తలసరి ఎన్ఎస్డీపీ ఉన్న రాష్ట్రంగా తెలంగాణ తన అప్రతిహత జైత్రయాత్రను కొనసాగిస్తున్నది. రూ.3.08 లక్షలతో టాప్‌లో నిలిచింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ, తలసరి జీడీపీలోనూ పెద్దపెద్ద రాష్ట్రాలను వెనక్కు నెట్టింది. ఈ వివరాలు వెల్లడించింది ఏదో ఆశామాషీ వ్యక్తులు కాదు. ప్రపంచం ప్రఖ్యాత బిజినెస్ మ్యాగజైన్ ఫోర్బ్స్. భారత రాష్ట్రాల జీడీపీ, తలసరి జీడీపీపై ఆ సంస్థ ప్రత్యేక కథనం ప్రచురించింది. ఏ రాష్ట్ర జీడీపీ ఎంత? తలసరి జీడీపీ ఎంత అనేది స్పష్టంగా పేర్కొంటూ ఓ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో చిన్నరాష్ట్రాలైన సిక్కిం, గోవా తర్వాతే › 3వ పేజీలో